విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, డిసెంబర్ 2025

సైబర్ క్రైమ్ చేధింపులో ప్రతిభకు గుర్తింపు..

విశాలాంధ్ర-కణేకల్లు: సైబర్ క్రైమ్ కేసుల ఛేదింపులో అసాధారణ ప్రతిభను కనబరిచి ఏబిసిడి అవార్డు అందుకున్న సందర్భంగా కనేకల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై నాగమధును కనేకల్ పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవలి కాలంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు సైబర్ నేరాలను సమర్థవంతంగా దర్యాప్తు చేసి, అంతర్రాష్ట్ర ముఠాను గుర్తించి అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించారని నాయకులు ప్రశంసించారు. ఆయన అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన ఏబిసిడి అవార్డు పోలీసు శాఖకే గర్వకారణమని పేర్కొన్నారు. ఇలాంటి అవార్డులు మరింత ఉత్సాహం, ప్రోత్సాహం కలిగిస్తాయని అన్నారు.

సీపీఐ శతవసంతాల వేడుకలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: సిపిఐ పార్టీ శతవసంతాల ముగింపు వేడుకలు 2026 జనవరి 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో ఘనంగా జరుగుతున్నాయని వీటిని జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శతవసంతాల వేడుకలకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల ఘన చరిత్ర కలిగి ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సీపీఐ ఒక్కటేనని అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ ఒక్కటేనని తెలిపారు. ఈ దేశంలో ప్రజాఉద్యమాలే ఊపిరిగా 100 సంవత్సరాలలో ఎన్నో ఆటుపోట్లు, అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని తెలిపారు. అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.. త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు బలమైన ప్రజాఉద్యమాన్ని చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలో దళిత, మైనార్టీ వర్గాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, అంటరానితనం, కుల, మతాల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టే ప్రయత్నాలు పాలకపక్షాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, వజ్రకరూరు మండల కార్యదర్శి హా సేన్ భాష, నాయకులు సుల్తాన్, పురిడి తిప్పయ్య పాల్గొన్నారు.

పంట పెట్టుబడి పేరుతో మోసం!

43 మంది రైతులకు రూ.40.85 లక్షల టోకరా ఐపీ నోటీసులతో పరారీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలం దర్గాహోన్నూరు గ్రామంలో పంట పెట్టుబడి పేరుతో తోటి రైతులనే నమ్మించి లక్షల రూపాయలు దోచుకున్న ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన రూపనగుడి మనోహర్ తన భూమిలో మిరప పంట సాగు చేస్తున్నానని చెప్పి గత రెండేళ్లుగా 43 మంది రైతుల నుంచి రూ.40 లక్షల 85 వేల రూపాయలు అప్పులుగా తీసుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అప్పులు తీసుకున్న మనోహర్ గుట్టుచప్పుడు కాకుండా తన పేరున ఉన్న నాలుగు ఎకరాల భూమి, ఇంటిని అమ్మేసుకుని, అప్పులిచ్చిన రైతులకు ఐపీ నోటీసులు పంపించి పరారైనట్లు తెలుస్తోంది. నోటీసులు అందుకున్న రైతులు షాక్‌కు గురై పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. "గ్రామంలోని రైతే కదా అని నమ్మి డబ్బులు ఇచ్చాం చివరకు మోసపోయాం" అంటూ బాధితులు లబోదిబోమంటున్నారు. మోసానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, అమ్మిన ఆస్తులను స్వాధీనం చేసుకుని తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

అంతర్జాలం లేదు.. అంతరాయమే

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని పలు సచివాలయాల్లో అంత ర్జాలం సౌకర్యం అందించేందుకు ఏపీ ఫైబర్‌నెట్ యంత్రాలను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం వీటి నిర్వహణను గాలికొదిలేయడంతో విలువైన పరికరాలు వినియోగానికి పనికిరాకుండా పోయాయి. దీంతో ఉద్యోగులు ప్రైవేటు నెట్ వర్క్‌పై ఆధార పడుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.ఎంపీడీవో విజయభాస్కర్ వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

జననేత జన్మదినం..జగమంతా సంబరం

విశాలాంధ్ర-నార్పల : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి మండల కన్వీనర్ ఖాదర్ వలీఖాన్ ఆధ్వర్యంలో స్థానిక దుగుమర్రి రోడ్డులోని గంగమ్మ గుడి సమీపంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 570 మంది రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, శింగనమల సమన్వయకర్త, సాకే శైలజానాథ్ హాజరయ్యారు. నార్పల సత్యనారాయణ రెడ్డి మట్లాడుతూ జగనన్న పుట్టినరోజును కేక్‌కట్ చేసి జరుపుకోవడం కంటే, ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడమే నిజమైన గౌరవం అని పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే రక్తదాన శిబిరంలో వెన్నపూస శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ వింగ్ విభాగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎంగా పని చేసిన సమయంలో 95 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజవర్గంలోని 6 మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

వాహనాల తనిఖీలు..

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోని కర్నాటక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇటు జిల్లా నుండి అటు కర్నాటక నుండి రాకపోకలు సాగిస్తున్న అనుమానాస్పద వాహనాల పత్రాలు సరుకు రవాణాపై సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా నివారణ నేరాల నియంత్రణ లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయి.

సర్వజనాస్పత్రికి వైద్య పరికరాల అందజేత..

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అనంతపురంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ శ్రేణులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాయి. ముందుగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేసి వైఎస్ జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక సేవలో భాగంగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదుట అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యకమం నిర్వహించారు. వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రికి వైద్య పరికరాలు అందజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రమేష్‌గౌడ్ తదితరుల చేతులమీదుగా సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ హేమలతలకు వైద్య పరికరాలను అందించారు.

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా రేపు గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుంతకల్ డివిజన్ అధికారి ఏబీవీ శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. భూముల సంబంధించి మ్యుటేషన్, ఆర్.ఓ. ఆర్. (రికార్డు అఫ్ రైట్స్), యఫ్.లైన్. సబ్ డివిజన్ తదితర వంటి చాలా సమస్యలు పరిష్కరింపబడతాయని అన్నారు. సమస్యలు క్రింది స్థాయిలో పరిష్కారం కానీ యెడల మాత్రమే కలెక్టరు వారిని సంప్రదించాలన్నారు.

ప్రజల ఆకాంక్షల దిక్సూచి విశాంధ్ర..

క్యాలెండర్ ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : విశాలాంధ్ర పత్రిక ప్రజల గొంతుకగా, శ్రమజీవుల పక్షపాతిగా అనేక దశాబ్దాలుగా ప్రజాసమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు విశాలాంధ్ర చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో 2026 సవంత్సర విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ విశాలాంధ్ర క్యాలెండర్ కేవలం తేదీల సమాహారం మాత్రమే కాకుండా, పోరాటాల చరిత్రను, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే దిక్సూచికగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. నేటి పరిస్థితుల్లో కార్పొరేట్ శక్తుల ప్రభావంతో మీడియా తన అసలైన పాత్రను కోల్పోతున్న వేళ, విశాలాంధ్ర వంటి ప్రజాపక్ష పత్రికలు మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె. రాజారెడ్డిలు మాట్లాడుతూ పేదలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశాలాంధ్ర పాత్ర కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగల పాత్రికేయతను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్,మేకల రమేష్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, నగర నాయకులు ఎల్లుట్ల నారాయణస్వామి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి శూన్యం.. అప్పులే ప్రభుత్వ విధానాలు..!s

మాజీ ఎంపీ తలారి రంగయ్య ఫైర్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గంనియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ పరిపాలన గంగిగోవు పాల్లా స్వచ్ఛంగా ఉండాలి.. కక్షసాధింపులతో నిండితే ప్రజలు క్షమించరు అంటూ కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గత వైసీపీ పాలనలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి పనులపై స్పందిస్తూ.. "ఇది కొత్త అభివృద్ధి కాదు.. చెల్లికి మళ్లీ మళ్లీ పెళ్లి చేసినట్టే" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రస్తుతం వేస్తున్న రోడ్లు గతంలోనే ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైనవని గుర్తు చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకోబోమని పోలీసు శాఖకు స్పష్టమైన హెచ్చరిక చేశారు. "తప్పు చేస్తే శిక్షించండి.. కానీ రాజకీయ ఒత్తిళ్లతో కేసులు పెడితే పోరాటం తప్పదు" అని తేల్చిచెప్పారు. ఓడినా, గెలిచినా ప్రజలతోనే ఉంటానని స్పష్టం చేశారు. జగనన్న ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాడతామని పేర్కొన్నారు.

తొలగింపు నిబంధనను కాంట్రాక్టర్లు విరమించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు జె.రాజారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ విభాగంలో 50 సంవత్సరాలు నిండిన శానిటేషన్ కార్మికులను తొలగిస్తూ కాంట్రాక్టర్లు నిబంధనలు పెడుతున్న సమయంలో గత నెలలో హైకోర్టులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేసు వేయడం జరిగింది. కేసు విషయం గత రెండు రోజులుగా కోర్టు 50 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగించకూడదని కోర్టు తీర్పు ఇచ్చింది. శనివారం కోర్టు ఆర్డర్ కాపీ ఇచ్చారని హర్షం వ్యక్తం చేస్తూ అనంతపురం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు జె.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని ఏఐటియుసి ప్రభుత్వం డిమాండు చేశారు. కార్మికులకు ఎక్కడ ఇబ్బందులు, ఇతరత్రా కష్టం వచ్చినా ఏఐటీయూసీగా ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన శానిటేషన్ కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్న చూపు చూస్తూ, అదే ప్రభుత్వ రంగంలో 62 సంవత్సరాలు సర్వీసులో ఉండేటట్లు కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేష్‌గౌడ్, నగర కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి.చిరంజీవి, మెడికల్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శోభ, మెడికల్ యూనియన్ నగర కార్యదర్శి వెంకటేష్, రామాంజనేయులు, లక్ష్మీదేవి, పామీద, రాము, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలిచిన జేఎన్టీయూఏ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : భావితరాలకు విద్యుత్తును అందిస్తూ.. ప్రకృతి సంపదను సంరక్షిస్తూ.. సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా ఉన్న జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆదర్శంగా నిలుస్తూ.. ఏపీ ఎనర్జీ కన్వెన్షన్ గోల్డ్‌ను కైవసం చేసుకుంది. జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో విద్యుత్ సంస్కరణలు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఎల్ఈడి లైట్ల వినియోగం, ఆటోమేటిక్ హై ల్యాంపు ఆన్ ఆఫ్ నిర్వహణతో కార్బన్ డయాక్సైడ్ తగ్గింపు చేపట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఎం పుల్లారెడ్డి, సీఈవో నాగలక్ష్మి చేతులమీదుగా వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య అవార్డు అందుకున్నారు. అవార్డును అందుకోవడం పట్ల విశాలాంధ్రతో వీసీ, రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యుత్ దుర్వినియోగం నియంత్రడిస్తూ.. సహజ విద్యుత్ వినియోగం సూర్యరశ్మి, గాలి, నీరు వంటి సహజ వనరుల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసి వాడటం (పునరుత్పాదక శక్తి), విద్యుత్తును పొదుపుగా వాడటం సమర్థవంతమైన వినియోగంతో కాలుష్యం తగ్గుతుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గుతుంది, పర్యావరణం మెరుగ్గా ఉంటుంది, భవిష్యత్ తరాలకు వనరులు అందించిన వాళ్లు అవుతామన్నారు.కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుంది, జీవవైవిధ్యాన్ని కాపాడు తుంది, దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : బొమ్మనహాళ్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం తహసీల్దార్ మునివేలు ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో రైతులకు సంబంధించిన భూములకు మ్యుటేషన్, ఆర్.ఓ.ఆర్. (రికార్డ్ ఆఫ్ రైట్స్) ఎఫ్‌లైన్, సబ్ డివిజన్ వంటి చాలా సమస్యలు మండల స్థాయిలో పరిష్కరించబడును, లేదా డివిజన్ స్థాయిలో పరిష్కరించబడతాయి, కావున మండల రైతులు భూ సమస్యలు ఉంటే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకుంటే సమస్యలు పరిష్కరించబడుతాయని తెలిపారు.

నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : నీటి సమస్యఢ ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి పరిష్కరించారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో నీటి సమస్య అధికంగా ఉన్నందున ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డికి కాలనీవాసులు సమస్యను టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఎమ్మెల్యేకి తెలుపగా తక్షణమే స్పందించిన ఆయన ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తక్షణమే నీటి సమస్యను పరిష్కరించారు. ఇచ్చిన మాట ప్రకారం రాఘవేంద్ర కాలనీలోని ఒక వీధిలో కొత్త మోటారు స్టార్టర్ బాక్స్ రెండు బిగించి నీటిని వదిలారు. కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు పోలియో చుక్కలు.. పిల్లల భవిష్యత్తుకు బాసట

ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ పోలియో రహిత సమాజం నిర్మిద్దాం కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : జిల్లాలోని 0-5 సం.ల లోపు పిల్లలు అందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు నేడు విధిగా వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దామని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, కలెక్టర్ ఓ.ఆనంద్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కోర్టు రోడ్డులో ఉన్న నెహ్రూ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, కలెక్టర్ ఓ.ఆనంద్.. డీఎంహెచ్ఓ ఈ.బీ దేవి, మునిసిపల్ కమిషనర్ బాలస్వామి, జిల్లా పల్స్ పోలియో ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకులు హేమంత్ కుమార్, డిఐఓ శశిభూషణ రెడ్డి, డిసిఓ ఐసిడిఎస్ పిడి అరుణకుమారి 0- 5 సం.లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 21వ తేదీన పసిబిడ్డలకు సున్నా నెలల నుండి 5 ఏళ్ల లోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయడం ద్వారా వారిని పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడేందుకు కృషి చేస్తోందని అన్నారు. తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల భవిష్యత్తు కోసం తప్పకుండా పోలియో చుక్కలు వేయించమని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అందరూ ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రైల్వేస్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్‌లు వంటి ప్రధాన ప్రయాణ కేంద్రాల్లో కూడా ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారనీ, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈరోజు ఏదేని కారణం చేతనైనా ఎవరైనా పిల్లలు మిగిలిపోతే, 22 23 తేదీల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు (మ్యాప్ రౌండ్) వేస్తారని అన్నారు. ఈ ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలని, మీడియా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. జిల్లాలో సుమారు 2,84,774 మంది చిన్నారులు (0-5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో, గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణతో 5,247 మంది సిబ్బందిని నియమించి బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21న నేడు నిర్వహిస్తున్న విషయం, ట్రాన్సిట్ ప్రాంతాలు బస్ స్టేషన్ల, రైల్వే స్టేషన్ల నందు 58 బృందాలు, మొబైల్ టీంలు 68 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఈఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఈ గంగాధర్, వెంకటేష్, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డిఎస్వి రాజు, కిరణ్‌కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-ఉరవకొండ: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ భ్రమరాంబ దేవి తెలిపారు. ఆదివారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల, మరియు వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పలు రికార్డులు, వార్డులను పరిశీలించారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం గురించి వైద్యాధికారులని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి స్వచ్ఛతపై డిఎంహెచ్వో సంతృప్తి వ్యక్తం చేశారు. కొనకొండ్లలో పల్స్ పోలియో కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారని అధికారులు అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల తల్లిదండ్రులు అందరు కూడా బాధ్యతగా వారి పిల్లలకు చుక్కలు ముందు వేయించాలన్నారు. డిఎంహెచ్వో వెంట జిల్లా మాస్ మీడియా అధికారులు త్యాగరాజు, గంగాధర్, మండల వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఎంపీహెచ్ఈఓ గురు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారా యణ, ఫార్మసిస్ట్ రామచంద్రనాయక్, సూపర్వైజర్ సుశీలమ్మ, నాగ శంకర్, సీనియర్ ఏఎన్ఎం నక్కా పద్మావతి, సచివాలయం ఏఎన్ఎం అరుణ జ్యోతి, మీనుగ పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతంగా పల్స్ పోలియో

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పల్స్ పోలియో వేయించుకోవాలని డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. కాదలూరు గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి. మురడిలో ఎంపిటిసి తలారి గంగాధర దొడగట్ట గ్రామంలో రామాంజనేయులు. పిల్లలకు పోలియో చుక్కలో వేశారు.

పల్స్ పోలియోని తరిమికొడదాం రండి

కణేకల్లు మండలంలో..

గుత్తి మండలంలో..

బెలుగుప్ప మండలంలో..

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-గుంతకల్లు: పోలియో చుక్కలు ప్రతి 0.5 సంవత్సరాలు చిన్నారికి వేయించాలని మున్సిపల్ కమిషనర్ నయీ మహమ్మద్, యుపిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ గంగాధర్ అన్నారు. స్థానిక పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో బెంచ్ కొట్టాలలోనే యుపిహెచ్‌సి భాగ్యనగర్ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్, పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నయీమ్ మహమ్మద్,వైద్య అధికారి డాక్టర్ గంగాధర్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టిడిపి గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, హాజరయ్యారు. చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు సూచించారు. ప్రతి సచివాలయం లోనూ రైల్వే స్టేషన్ లోనూ పోలియో చుక్కలు కార్యక్రమం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర్ టిడిపి వార్డు ఇంచార్జ్ కెఎల్ శ్రీనివాసులు, కూటమి నాయకులు వైద్య అధికారులు డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి, డాక్టర్ హరిత, ఎంపిహెచ్ఏలు నారాయణ స్వామి, పద్మావతి, అంగన్వాడి కార్యకర్తలు సుహాసిని, సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ పల్స్ పోలియో చుక్కలు

విశాలాంధ్ర-రాప్తాడు: ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి దాని నిర్మూలనకు సమన్వయంతో కృషి చేద్దామని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు. డాక్టర్ శివకృష్ణ, సీహెచ్ఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని రద్దీ ప్రాంతాల్లో 4035 మంది పిల్లలకు చుక్కలు వేసి 98 శాతం పూర్తి చేశారు. రెండు రోజులపాటు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేసుకుని వారికి వైద్య సిబ్బంది ద్వారా వేస్తామని చెప్పారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పోలియో రహిత సమాజమే మన లక్ష్యం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు నిచ్చారు. సోమలదొడ్డి గ్రామంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పిల్లలకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఎన్ని డోసుల డ్రాప్స్ అందుబాటులో ఉన్నాయన్నది ఆరా తీశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపల వయసు గల పిల్లలకు పోలియో చుక్కలు కచ్చితంగా వేయించాలని సునీత సూచించారు. రేపు, ఎల్లుండి వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. తర్వాత ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కల్యాణ మండపం ఏర్పాటుపై దృష్టి సారించాలని కార్యనిర్వాహణ అధికారికి సూచించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే జగన్ నైజం

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ దగ్గర దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి మండల నాయకులతో కలిసి కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు .విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ఆదుకున్న మహానీయుడని గుర్తు చేశారు అలాగే రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకున్నాడన్నారు ప్రజలకు ఇచ్చిన మాట నిలబట్టుకోవడమే జగన్మోహన్‌రెడ్డి నైజమన్నారు కార్యక్రమంలో వైసిపి ప్రతినిధి వీరన్న వైసీపీ మండల అధ్యక్షుడు చిన్న మచ్చన్న పాటిల్ శ్రీనివాసులు బోయ వెంకటేశులు శివలింగప్ప ఎంపీటీసీ సురేష్ టీపాతన్న, సంతోష్ రెడ్డి జి.శ్రీనివాసులు అంగడి స్వామి నరిగన్న శ్రీనివాస్ నాయక్, తిప్పేస్వామినాయక్, తిమ్మారెడ్డి కరుణాకర్ పురుషోత్తం బాబు రెడ్డి పూల ప్రసాదు పాల్గొన్నారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, డిసెంబర్ 2025

డ్రైనేజీ పనులు నత్తనడక - సీపీఐ ఆందోళన..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బలో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆరోపించారు. గుంతలను నెలల తరబడి అలాగే వదిలేయడంతో వాటిలో మురికి నీరు చేరి దుర్వాసన వస్తోందని, హై స్కూల్ సర్కిల్, బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయని తెలిపారు. డ్రైనేజీ, రోడ్డు పనుల వల్ల తాగునీటి పైపులు దెబ్బతిని తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. వెంటనే పనులు పూర్తి చేయాలని, లేకపోతే రాస్తారోకో చేపడతామని హెచ్చరించారు.

ఎస్ఐని సన్మానించిన సీపీఐ నాయకులు ..

విశాలాంధ్ర-తలుపుల : తలుపుల ఎస్సై నరసింహుడు కదిరికి బదిలీ అవుతున్న సందర్భంగా సిపిఐ నాయకులు ఆయన్ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తలుపులలో నెలకొన్న సమస్యలపై తన దగ్గరకు వచ్చిన వారికి ఎంతో ఓపికతో సమస్యలు తెలుసుకుని పరిష్కరించారని ఇలాంటి ఎస్సై బదిలీ కావడం బాధాకరమన్నారు ముమ్ముందు కూడా ఆయన అంకితభావంతో పనిచేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు జిల్లా కౌన్సిలర్ సభ్యులు, ఎల్వి రమణ, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్ బాషా, వెంగముని, హుస్సేన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర-కదిరి : యాదవులకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసప్ప తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయంలో డివిజన్ పరిధిలోని యాదవ సంఘ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28న పుట్టపర్తిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేద్దామని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ యాదవ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ బి. శ్రీరామ్ యాదవ్, గౌరవ అధ్యక్షులు ఎం.రామచంద్ర యాదవ్,యాదవ సంఘ సభ్యులు సుధాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు జల్లా ఆంజనేయులు యాదవ్, గంగాధర్ యాదవ్, రామచంద్ర యాదవ్,సుధాకర్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్,కృష్ణ మూర్తి యాదవ్,బయప్ప యాదవ్, కృష్ణప్ప యాదవ్, ఓబుళపతి యాదవ్, శంకర్ యాదవ్, ప్రకాష్ యాదవ్, శేషు యాదవ్, కటారిరెడ్డి యాదవ్, సూర్యనారాయణ యాదవ్, ఓబులేసు యాదవ్, శ్యామ్ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

12వ వేతన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: 12వ వేతన సవరణ కమిషన్ను వెంటనే ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం ఐ ఆర్ ను ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. 11వ పిఆర్సి గడువు ముగిసి రెండేళ్లయిన 12వ పి.ఆర్.సి కమిషన్ ను ఏర్పాటు చేయకపోవడం భావ్యం కాదన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కోనంకి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా నిర్వహించనున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ పర్యవేక్షణకు విద్యాశాఖేతర డిపార్ట్మెంట్లలోని అధికారులను నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇది ఉపాధ్యాయ లోకాన్ని, విద్యాశాఖ అధికారులను అవమానించడమే అన్నారు. అలాగే వందరోజుల యాక్షన్ ప్లాన్లో సెలవు దినాలకు మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగినది.ఎన్నికల పరిశీలకులుగా హాజరైన మరో రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి కోరారు.

పోలియో రహిత జిల్లా కోసం భాగస్వాములవ్వండి

జేసీ ఎం మౌర్య భరద్వాజ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో 0 -5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించి, పోలియో రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కోరారు. స్థానిక ఎనుములపల్లి పిహెచ్‌సీ కేంద్రంలో ఆదివారం ఉదయం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు సుమారు 2,11,391 మంది పిల్లల కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా 2037పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు పోలింగ్ కేంద్రాల్లో చుక్కలను వేయడంతో పాటు, 22 నుంచి 23 వరకు మున్సిపాలిటీ, గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని చెప్పారు. దీనికోసం 8140 మంది ఆరోగ్య కార్యకర్తలను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, మురికివాడలు, హైరిస్క్ ప్రాంతాలు, సంచార జాతుల పిల్లలకు పోలియో చుక్కలు వేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, పిహెచ్సి వైద్యులు కూడా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విధిగా పోలియో చుక్కలు

విశాలాంధ్ర-హిందూపురం : అయిదు సంవత్సరాల లోపు పిల్లలందరికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని, ఇది తల్లి తండ్రులు ప్రజలు అందరు భాధ్యతగా భావించాలని మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్‌కుమార్ అన్నారు.స్థానిక లక్ష్మి పురం ఆరోగ్య కేంద్రంలో ఉదయం పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కౌన్సిలర్ దుర్గా మంజుల, నానీ, రోటరీ ప్రతీనిధులు గోవర్ధనరెడ్డి పాల్గొన్నారు.

పోలియో చుక్కలు తప్పనిసరి

విశాలాంధ్ర-అగళి : 5 సంవత్సరాలోపు చిన్నపిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని జెడ్పిటిసి సభ్యులు ఉమేష్ తెలిపారు. అగళి లో ఆదివారం పిల్లలకు పోలియో చుక్కలను జెడ్పిటిసి ఉమేష్ ఆర్ఎంపీ డాక్టర్ గోవిందరాజు వేసారు. పోలియో రాకుండా ముందస్తు చర్యలో భాగంగా వ్యాక్సిన్ వేయించాలని పిలుపునిచ్చారు.

ధర్మవరంలో విజయవంతం

విశాలాంధ్ర-ధర్మవరం: పోలియో నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోలియో కార్యక్రమం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించబడిందని మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన జననం నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి తల్లి-తండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి తోపాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

నల్లమాడలో..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణము, రూరల్ ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని డాక్టర్ శ్రావణి, డాక్టర్ పుష్పలత, డాక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. పట్టణంలో 11,093 మంది పిల్లలకు గాను 66 బూత్ కేంద్రాలలో 10,564 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. 95.5 శాతము నమోదైందన్నారు. రూరల్ ప్రాంతంలో 4,438 పిల్లలకు గాను(బూత్ కేంద్రాలు 51) 3,980కు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 22వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ప్రజలు సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగస్తుల భవనంలో వృత్తుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా మహాత్మా గాంధీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మదన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. వీరు అనేక అంశాల పైన వృద్ధుల సామాజిక బాధ్యతలు అనే అంశంపై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు పాల్గొని చేపట్టాల్సిన కార్యక్రమాలు గూర్చి వివరించారు. రోటరీ క్లబ్ మెహర్ బాబా వైదిక శిబిరం సంస్థ, మానవతా సంస్థ చేస్తున్న చర్చా కార్యక్రమాలను తెలిపారు. అనంతరం రిటైర్డ్ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నారాయణ మూర్తి ఏటీఎం కార్డులో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం జిల్లా శాఖ మహాత్మా గాంధీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ నరసింహులు, ఉపాధ్యక్షులుగా కొండయ్య, కార్యదర్శిగా సత్య నిర్ధారణ, అదనపు కార్యదర్శిగా పెనుజూరి సుజాతమ్మ , సలహాదారులుగా సివిల్ ఇంజనీర్ శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా నారాయణమ్మ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, డాక్టర్ రామసుబ్బయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుల అధ్యక్షులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

రెండు చుక్కలు జీవితాంతం రక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: రెండు పల్స్ పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ అవుతాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్సికే పురుగులో డాక్టర్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వచ్చిన తల్లిదండ్రులకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఎన్ని పనులు ఉన్నా తప్పకుండా ఈ పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలిపారు. ఇంకనూ మిగిలి ఉన్నవారికి ఈనెల 22, 23వ తేదీలలో ఇంటింటికి వచ్చి చుక్కలని వేస్తారని తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-ధర్మవరం: బాల్య వివాహాలు చెట్టరీత్య నేరమని సిడిపిఓ లక్ష్మి, ఏహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళి తెలిపారు. ఈ సందరరేగా కళాశాలలో బాల్యవివాహాలపై అక్కడి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అందుకు తగిన శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్న విషయం తెలిసిన యెడల వెంటనే పోలీసులకు గాని, ఐ సి టి ఎస్ కు గాని తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ శైలజ, ఏఎస్ఐ దోనాసింగ్, కళాశాల విద్యార్థులు, పోలీస్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజం

విశాలాంధ్ర-ధర్మవరం: క్రీడల్లో గెలుపు ఓటేములు సహజమని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాస్థాయి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో సత్య కుమార్ యాదవ్ ప్రతినిధి అయిన హరీష్ బాబు ఆర్డిటి గ్రౌండ్ ధర్మవరంలో ప్రారంభించడం జరిగింది. హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ తరఫున మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయులను కూడా మానసిక ఆనందాన్ని కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ లక్ష్మీనారాయణ, ధర్మారం మండల కోఆర్డినేటర్ స్వరూప , రమేష్ నాగరాజు పాల్గొన్నారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండ కదిరి పుట్టపర్తి ధర్మవరం డివిజన్ నుండి నాలుగు టీంలు పాల్గొన్నాయి 4 టీం లో ధర్మవరం కదిరి టీం ఫైనల్ కి చేరుకున్నాయి అని తెలిపారు. వీరిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ధర్మారం టీం నుండి వెంకటేష్ నాయక్, కదిరి టీం నుండి ఆనంద నాయక్ గెలుచుకున్నారు అని తెలిపారు.

డ్రైనేజీ కాలువలతో విష జ్వరాల ముప్పు

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలోని ఎస్సీ మాల కాలనీలో డ్రైనేజీ కాలువలు నరకప్రాయంగా మారాయి.కాలువల్లో మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించి, విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ నాయకులు రామాంజనేయులు, ఉప్పు పకీరప్ప, శివన్నలు తీవ్రంగా విమర్శించారు.తక్షణమే డ్రైనేజీ కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయికి కేజీబీవీ విద్యార్థులు

విశాలాంధ్ర-అగళి : రాష్ట్రస్థాయికి వైజ్ఞానిక ప్రదర్శనలో అగళి కస్తూరిబా గాంధీ విద్యార్థినీలు ఇంటర్మీడియట్ చదువుతున్న అనూష,లతలు ఎంపికయ్యారు. శనివారం జిల్లాస్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. వినియోగదారుల హక్కులు సమస్యల పరిష్కారం డిజిటలైజేషన్ ద్వారా అనే అంశం మీద స్పీచ్‌లో కే.అనుష మొదటి స్థానంలోనూ,ఎస్సే రైటింగ్ నందు డి.లత మొదటి స్థానం పొందారని ఒక్కొక్కరికి రూ.5 వేల నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు.ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ అభినందించారు.

పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర-గాడ్లపెంట: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో 5 సంవత్సరముల లోపు పిల్లలకు పోలియో వ్యాధి నివారణలో భాగంగా ఆదివారం 2504 మందిక పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ పరిశీలించారు. అదేవిధంగా కమతనపల్లి గ్రామంలో ఎంపీడీవో రామకృష్ణ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా పోలియో చుక్కలను పిల్లలకు వేశారు. అదేవిధంగా సర్పంచ్ రహమతుల్లా, ఉప సర్పంచ్ లక్ష్మీ నరసారెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్, కేశవరెడ్డి, అక్రమ్, ఆనంద్, మునాఫ్, సికిందర్, వైద్యాధికార్లు డాక్టర్ మహేశ్వర మారుతి, బాబా ఫక్రుద్దీన్, ప్రారంభించారు. అనంతరం సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, హెచ్ ఈఓ విజయ్‌కుమార్, సూపర్వైజర్లు ఉపేంద్రరెడ్డి, విజయ కుమారి, ఫార్మసిస్ట్ ప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఎంఎస్ రాజు నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర-అగళి : జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు యువ నాయకులు ఎమ్మెస్ రాజుని నియమించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెస్ రాజు నియమకాన్ని స్వాగతిస్తూ అగళి మండల కేంద్రంలో ఆదివారం జడ్పీటీసీ ఉమేష్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి,సింగల్ విండో అధ్యక్షులు కుమారుస్వామి,ఎంపీపీ రేణుక కామరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కేంచుయాదవ్, శివరాములు, మాజీ ఎంపీపీ బసవరాజు, నరసింహప్ప,లు మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచు లు మాజీ సర్పంచు లు, ఎంపీటీసీ లు మాజీ ఎంపీటీసీ లు తెలుగు దేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్లు తినిపించడం టపాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెస్ రాజు వెంట ఎల్లప్పుడూ ఉండి ముందుకు నడిపిస్తున్న మడకశిర నియోజకవర్గ ప్రియతమ నాయకులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలియజేసారు.

విశాలాంధ్ర-రొళ్ళ: పార్టీ జిల్లా అధ్యక్షులుగా మడకశిర శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజుని నియమించడం పట్ల ఆదివారం రొళ్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్ప, పాళ్యం నాగరాజు, వైస్ సర్పంచి ఎల్కోపల్లి రాజు, పంచాయతీ అధ్యక్షులు నారాయణప్ప, యువ నాయకులు యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో, పాండురంగస్వామి సర్కిల్‌లో ఉన్న “వై యస్ ఆర్ విగ్రహం” వద్ద “వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ-యస్ సి - యస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో “కేక్ కట్ చేసి” ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. వైసీపీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు చౌడప్ప దేవరకొండ రమేష్ మాట్లాడుతూ 2029లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ధర్మవరానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంఎల్ఏగా గెలిపించుకుంటామనీ తెలిపారు. అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కునుతూరు గోపాల్, గుజ్జల బొమ్మన్న, సాకే వెంకటేష్,వెంకటరమణ స్వామి,బాలు, బాబయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి,గడ్డం కుల్లాయప్ప, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి, చాందుబాషా, అమర్నాథ్ రెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కత్తె పెద్దన్న, చెలిమి పెద్దన్న, యల్లయ్య, బుశెట్టి రామకృష్ణ,బాలం గోపాల్, షేక్ సుభాన్ బాష, సాదిక్ వలి, పాల్గొన్నారు.

చిలమత్తూర్ మండలం శెట్టిపల్లిలో..

తలపుల మండల కేంద్రంలో

విశాలాంధ్ర-తలుపుల: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను. తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు, తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు ఆఫీస్ వద్దకు చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కేక్‌కట్ చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బుల్ అహ్మద్ మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర పిఏసి సభ్యులు ఎస్ఎండి ఇస్మాయిల్, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి ప్రణీత్ రెడ్డితదితరులు పాల్గొన్నారు. డీకే బాబు మాట్లాడుతూ విధికి కూడా తలవంచని ధీరుడు, తిరుగులేని పోరాటాల యోధుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

రొళ్ల మండల కేంద్రంలో

విశాలాంధ్ర-రొళ్ల: సంక్షేమ పథకాలు సృష్టికర్త వైసీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో రొళ్ల, పిల్లిగుండ్ల గ్రామంలో వైకాపా నాయుకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో జెడ్పిటిసి అనంతరాజు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర,వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి, వైసీపీ మండల ఉపాధ్యక్షులు నాగేష్ గౌడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ నాగభూషణ వైకాపా మండల ప్రధాన కార్యదర్శి మంజునాథ్ వైకాపా యూత్ వింగ్ సంయుక్త కార్యదర్శి దొమ్మరహట్టి రవికుమార్ పాల్గొన్నారు...

ముదిగుబ్బలో ..

పెనుకొండలో..

హిందూపురం పట్టణంలో

అగళిలో..

తనకల్లు కొక్కంటి క్రాస్‌లో ..

సోమందేపల్లి: మండల కేంద్రంలోని వైసీపీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్థానిక పెద్దమ్మ గుడి ఆలయం దగ్గర జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్సార్ సర్ సర్కిల్లో గల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ప్రత్యేక అతిథిగా చరణ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మగారి శ్రీనివాసులు, జడ్పిటిసి డిసి అశోక్, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, పాల్గొన్నారు.

రొద్దం మండల కేంద్రంలో..

విశాలాంధ్ర-రొద్దం : మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదట పెద్ద ఆంజనేయ స్వామి శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆయన పేరుమీద అర్చనలు నిర్వహించి అనంతరం పురవీధుల గుండా కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి వైఎస్ఆర్ జోహార్ జగన్మోహన్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు., అనంతరం వైఎస్ఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబర్ 2025

ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం

నాడు తొలగింపు.. నేడు పునర్వ నియామకం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జేఎన్టీయూ విశ్వ విద్యాలయంలో విధి నిర్వహణలో తనకు జరుగుతున్న అన్యాయాన్ని, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకై పోరాడి, బహిరంగంగా వెల్లడించినందుకు గత ప్రభుత్వం తొలగించడంతో.. తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సుదీర్ఘ విరామం అనంతరం ప్రజల ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులకు భరోసానిస్తున్న.. కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు వీసీ ఆచార్య సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృ ష?య్య ఓటిపిఆర్ఐ కళాశాలలో సూపరింటెంట్ గా ఎండి నాగభూషణంను పునర్వ నియామకం చేపట్టి భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్, ఉన్నత విద్య శాఖ చైర్మన్ మధు మూర్తి, వీసీ, రిజిస్ట్రార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయం ప్రగతి సంక్షేమానికి.. నిరంతరం బాధ్యతాయుతంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

పక్కాగా కుటుంటాల లెక్క

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా పథకాలు అమలు చేసేటప్పుడు పలురకాల సర్వేలు నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా హౌస్‌హోల్డ్, క్యాస్ట్‌సెన్సెస్.. ఇలా ఎన్నో రకాల సర్వేలు చేస్తుంటారు. తరచూ సర్వేల అవసరం లేకుండా ప్రజల సమగ్ర సమాచారం సేకరణకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఏకీకృత సర్వే పేరిట ప్రతి కుటుంబం, అందులోని ప్రతి సభ్యుని సమాచారం పక్కాగా సేకరించనున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత నాణ్యంగా, వేగంగా, పారదర్శకంగా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లావ్యాప్తంగా నేటి నుంచి ఈ సర్వే ప్రారంభం కానుంది.

యాప్‌లో నమోదు.. సర్వేకు సంబంధించిన వివరాలను తప్పకుండా యాప్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్ను (యూఎఫ్ఎస్) ప్రభుత్వం రూపొందించింది. ఇందులో కుటుంబం, వ్యక్తుల సమాచారాన్ని నమోదు చేయాలి. ఉదాహరణకు సొంతిళ్లు అయితే.. దానికి సంబంధించిన దస్తావేజులు లేదా ఇంటి పన్ను రసీదులు నమోదు చేయాలి. విద్యార్హతకు సంబంధించి మార్కుల జాబితాలు, టీసీలు వంటివి పొందుపరచాలి. ప్రతి సమాచారానికి డాక్యుమెంట్లను ఆధారంగా తీసుకోవాలి. కుటుంబంలో కేవలం ఒకరి నుంచి వివరాలు మాత్రమే తీసుకుంటే సరిపోదు. అందరి సమాచారంతో పాటు ధ్రువీకరణకు వారి వేలిముద్రలు, ముఖచిత్రం నమోదు లేదా ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగులే కీలకం.. ఈ సర్వేలో సచివాలయ ఉద్యోగులే కీలకం కానున్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి కనీసం రెండు వందల వరకు కుటుంబాల సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. ఈ వారంలోనే పల్స్ పోలియో కార్యక్రమం ఉండటంతో సచివాలయ ఏఎన్ఎంలను సర్వే నుంచి మినహాయించారు. ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ తదితర అధికారులు ఈ సర్వేను పర్యవేక్షించనున్నారు. వచ్చేనెల 12వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది.

ఇవి ఉపయోగాలు.... గతంలో ఎప్పుడో హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ జరిగి.. నేటి వరకు మళ్లీ జరగకపోవటంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సర్వే వల్ల హౌస్‌హెూల్డ్ మ్యాపింగ్ అప్డేట్ చేసుకునేందుకు వీలుంటుంది.

ప్రతి ఇంటికీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేస్తారు.. భవిష్యత్తులో అన్ని పథకాలు ఫ్యామిటీ బెనిఫిట్ కార్డు ఆధారంగానే అందించనున్నట్లు బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ప్రతిఒక్కరూ సిబ్బందికి సహకరించి తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

23న కొత్తచెరువులో మెగా జాబ్ మేళా : కలెక్టర్..

విశాలాంధ్ర-పుట్టపర్తి: నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలంలో ఈ నెల 23న మంగళవారం ఉదయం 9.00 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ శివ సాయి డిగ్రీ కళాశాల, కొత్తచెరువు ప్రాంగణంలో మెగాజాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20కి పైగా బహుళజాతి కంపెనీలు పాల్గొని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్ర, ట్వెంటీ ఫోర్ సెవెన్ 24/7 (24/7), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, హెచ్1 హెచ్ఆర్ సొల్యూషన్స్, మొబైల్ తయారీ సంస్థ, ఎస్ఎక్స్‌ప ఎఫ్‌పీ కంపెనీ లిమిటెడ్, ఏసీటీ ప్రైవేట్ లిమిటెడ్, కేఐఎంఎల్, ఎల్ఎంఎస్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, హ్యుందాయ్ మొబిస్, జస్ట్ డయల్, పేటీఎం, లేబర్‌నెట్, యంగ్ ఇండియా తదితర ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీ.ఫార్మసీ / ఎం.ఫార్మసీ, నర్సింగ్, ఏదైనా డిగ్రీ, ఏదైనా బీటెక్, పీజీ అర్హత కలిగిన 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుండి రూ.25,000 వరకు వేతనం లభించే అవకాశముందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

విశాలాంధ్ర-పెనుకొండ : కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర సింహప్ప డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ర.భశాఖ అతిథిగృహంలో నియోజక వర్గంలోని యాదవులు సమావేశం నిర్వహించారు. లక్ష్మీ నరసప్ప, మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 15శాతం జనాభాఉన్న యాదవులకు అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉన్నతమైన స్థానం కల్పించలేదు. యాదవులను చైతన్య పరచడానికి ఈనెల28వతేదీన యాదవ సంఘం బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. 5లక్షల ఓటర్లున్న యాదవులకు ఉమ్మడి జిల్లాలో జడ్పీచైర్మన్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ, జడ్పిటిసి, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచి, ఎంపీటీసీ, రాష్ట్రస్థాయి కార్పొరేషన్లలో యాదవులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ప్రభాకర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడ జయపాల్, టీడీపీ పెనుకొండ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు అక్కులప్ప, కృష్ణమూర్తి, ఈశ్వర, కాంట్రాక్టర్ రవీంద్రారెడ్డి, టైలర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా హిందు సమ్మేళనం

విశాలాంధ్ర-రొద్దం : రొద్దం పెద్దనాన్నది ఒడ్డు ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు చెక్కభజన దేశభక్తి గీతాలు భక్తి పాటలతో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. సామి పల్లి ఆశ్రమ పీఠాధిపతి ఓం స్వామి శ్రీ రుద్రపాద ఆశ్రమ పీఠాధిపతి కుమారస్వామి పెద్ద ఆంజనేయ స్వామి అర్చకులు గిరి స్వామి తదితరులు హిందూ సాంప్రదాయాల గురించి వివరించారు. కట్టుబాట్లు హిందూ దేవాలయాల అభివృద్ధికి గడప లోపల మాత్రమే కులము గడప బయట హిందూ మాత్రమే కులము గడప బయట హిందూవు అనే భావనతో ప్రతి ఒక్కరూ వెలగాలన్నారు. హిందువులకు ఏమైనా సమస్యలు వస్తే ఐక్యమత్యంతో పరిష్కరించుకోవాలని కోరారు. వృద్ధులు మండలంలో అనే కాక ఇతర ప్రాంతాల నుండి హిందూ సమ్మేళనంలో పాల్గొన్నారు.

ఎస్ఐలతో సిఐ సమావేశం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవన్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో ఉన్న పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు సోమందేపల్లి ఎస్సై రమేష్ బాబు కియా ఎస్సై రాజేష్, పరిగి ఎస్ఐ రంగడు యాదవ్, రొద్దం హెడ్ కానిస్టేబుల్ కాంతప్ప, లతో నెలవారి 2025 సంవత్సరంలో నమోదైన కేసుల గురించి అలాగే వాటి పరిష్కారానికి ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే అంశాలపై చర్చించామని, నూతన సంవత్సర వేడుకలు బందోబస్తు ఏర్పాటు గురించి చర్చించారు.

పీఆర్సీ కమిషన్‌ను నియమించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుకొండ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జిల్లా కార్యదర్శులు నారాయణ స్వామి, నరేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన పెనుకొండ, సోమందేపల్లి మండలాల కౌన్సిల్ సమావేశాలకు శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడే దాదాపు 18 నెలలు గడుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 12వ పిఆర్సి కమిషన్ ఎంతవరకు నియమించలేదు వెంటనే పిఆర్సి కమిషన్ నియమించని 30% అయ్యారని ఉద్యోగ ఉపాధ్యాయులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2010 ముందు నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుంచి మినహాయించాలని వందరోజుల ప్రణాళికలో పబ్లిక్ సెలవుల్లో పండుగ దినాలను మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పెనుకొండ గౌరవ అధ్యక్షులుగా నబీ, అధ్యక్షులుగా పెద్దిరాజు, సహాధ్యక్షులుగా ఉపేంద్ర మూర్తి మరియు నాగమణి, ప్రధాన కార్యదర్శిగా రవీంద్రనాథ్ కోశాధికారిగా రామాంజినేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్, నాగమణి రాధామణి, తిప్పేస్వామి, దివాకర్ నరేష్ పాల్గొన్నారు.

గుడిబండలో సంబరాలు..

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సర్కిల్‌లో మండల టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మదనకుంటప్ప,ల ఆధ్వర్యంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి రథసారథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించినందుకు టపాకాయలు పేల్చి నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించి సంబరాలు చేసుకున్నట్లు జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనజ శశిధర్,లాయర్ శివకుమార్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు చెరువు నీటి ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్, టిడిపి అనుబంధ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

ముదిగుబ్బలో హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బలో హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రధాన వక్త దేవేంద్రజీ పంచ పరివర్తన అంశాల ప్రాధాన్యతను వివరించారు. హిందూ జాగరణ మంచ్ ప్రతినిధులు పాల్గొని ఉద్యమ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్య అతిథులుగా మాధవి, బాలయోగి భాస్కరానంద స్వామి ఆశీర్వచనాలు అందించారు. బీజేపీ, ఓబీసీ రాష్ట్ర మోర్చా ఉపాధ్యక్షులు గొడ్డుమరి ఆదినారాయణ యాదవ్, బిజెపి, ఆర్ఎస్ఎస్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునీత భరోసా

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: వివిధ కారణాలతో మరణించిన టీడీపీ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు.ఉటీవల కనగానపల్లి మండలంలో మరణించిన టీడీపీ నేతల కుటుంబ సభ్యుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. గత వారంలో గుండెపోటుతో మరణించిన వజ్జల శివప్రసాద్ తో పాటు అనారోగ్యంతో మరణించిన సీనియర్ నాయకుడు ఆవుల ముత్యాలప్ప, విద్యుత్ షాక్ తో మరణించిన యువకుడు బిళ్లే వరుణ కుమార్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నేతలు ఎలా చనిపోయారన్న విషయాలను తెలుసుకున్నారు. ఆధైర్య పడవద్దని పార్టీతో పాటు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలన్నారు. అంతకముందు కనగానపల్లి సచివాలయంలో వైద్యులు, స్థానిక నాయకులతో కలసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకునేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

దుర్గంలో డైవర్షన్ రాజకీయాల వెనుక కల్తీ కల్లు మారణహోమం

విశాలాంధ్ర-రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గంలో రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రెస్‌మీట్లు పెట్టడంలో మునిగిపోయారు గానీ, ప్రజలను పొట్టన పెట్టుకుంటున్న అత్యంత భయంకర సమస్యను కావాలనే పక్కన పెడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ కన్వీనర్ చిందనూరు నాగరాజు ఆదివారం రోజున పత్రిక సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు. నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని కుదిపేస్తున్న కల్తీకల్లు వ్యాపారం వల్ల వందల వేల కుటుంబాల మూడు తరాల జీవితాలు పూర్తిగా నాశనం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్లోరల్ హైడ్రేట్ వంటి ప్రాణాంతక రసాయనాలు కలిపిన కల్తీ కల్లు తాగి బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలు చిన్న వయసులోనే ఆరోగ్యాలు కోల్పోయి, నరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు విడిచిపెడుతున్నారని తెలిపారు. భర్తలను కోల్పోయిన మహిళలు వితంతువులుగా మారుతున్నారని, తండ్రులను కోల్పోయిన చిన్నారులు అనాథలుగా మిగులుతున్నారని, కన్న పిల్లలను పోగొట్టుకున్న వృద్ధులు ముసలితనంలో దిక్కులేని పరిస్థితుల్లో కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆయన వివరించారు.

ఇది ఒక్క వ్యక్తి సమస్య కాదు ఇది మూడు తరాల సామూహిక విధ్వంసం అని స్పష్టం చేశారు. ఇదే అంశంపై సందూరు ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ కర్ణాటక అసెంబ్లీలో ఉద్వేగభరితంగా మాట్లాడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లేఖ రాసి కల్తీకల్లు వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా రాయదుర్గం నియోజకవర్గంలో పాలకులు మాత్రం కల్తీకల్లు వ్యాపారాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. బీఎస్పీ ప్రెస్‌మీట్ జరిగిన వెంటనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా కొందరు నాయకులు పరస్పర ఆరోపణలతో ప్రెస్‌మీట్లు పెట్టడం దురదృష్టకరం అన్నారు.అన్నింటినీ పక్కన పెట్టి ముందుగా కల్తీకల్లు వ్యాపారాన్ని అరికట్టి వేలాది ప్రాణాలను కాపాడాలని కోరారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలోనే వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం 60 కేజీల కేకును కట్ చేశారు. మండల కన్వీనర్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పనిచేశారు అన్నారు ఆయన చేసిన సేవలను మరవలేను అన్నారు. 300 మందికి అన్నదానం చేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు అందజేశారు. మైలేపల్లి కరుణ వృద్ధాశ్రమంలో అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, లోచర్ల రాజారెడ్డి, నారాయణ, వలిపి పెద్దన్న, అంగడి నత్తి, ఆదెప, వెంకటేశు, ఎల్లప్ప, నరసింహారెడ్డి, పోతిరెడ్డి, మధు, బళ్లారిబాబు, యుగంధర్, రాము అశోకు చెనరాయుడు గంగరాజు, రఫీ పాల్గొన్నారు.

ఉరవకొండలో కట్ చేస్తున్న ప్రణయ్ రెడ్డి

విడపనకల్లులో మండల కేంద్రంలో

నంబులపూలకుంటలో..

కణేకల్ బస్టాండ్ వద్ద..

అమడగూరులో..

ముదిగుబ్బ మండలం సానేవారిపల్లిలో

గుడిబండ మండల కేంద్రంలో ..

గుంతకల్లులో..

బొమ్మనహాల్లో..

మూగజీవాలను హింసించరాదు

విశాలాంధ్ర-ధర్మవరం: మూగజీవాలను హింసించరాదని, వాటిని కూడా భుజించడం తప్పు అని, వాటితో ప్రేమను పంచుకోవాలని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం పట్టణములో శాకాహారం ముద్దు మాంసాహారం వద్దు అన్న నినాదంతో పట్టణములో పలు కూడలిలలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 500 మందికి పైగా మహిళలు పురుషులు, విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. కరపత్రాలను ర్యాలీలో వచ్చిన ప్రజలందరికీ కూడా పంపిణీ చేశారు. ధ్యానముతో చక్కటి ఆరోగ్యం మనశ్శాంతి జ్ఞానం వస్తుందని జ్ఞానం ద్వారా మాత్రమే మోక్షం వస్తుందని తెలిపారు. వందల సంఖ్యలో ప్రజలు, పిరమిడ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

విజయవంతంగా హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానములు హిందూ సమ్మేళనం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వేల సంఖ్యలో హిందువులందరూ కూడా పాల్గొన్నారు. ముఖ్య వక్తగా అఖిల భారతీయ సహ సంఘటన హిందూ జాగరణ మంచ్ ఉజ్జయిని దేవేంద్ర,ఈ కార్యక్రమానికి కోన కన్వాశమం గౌరవాధ్యక్షులు దత్తానంతగిరి స్వామి, అయ్యప్ప సేవ సమితి గురు స్వామి విజయకుమార్, విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ మదన్మోహన్, విశ్వహిందూ పరిషత్ విభాగం కార్యవాహ పులిచర్ల వేణుగోపాల్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధి మాధవదాస్ ప్రభు, రాష్ట్ర బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, పాల్గొన్నారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ భారతదేశము వేద భూమి అని కర్మభూమి అని పుణ్యభూమి అని పవిత్ర భూమి అని తెలిపారు. నేడు మన దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది అని తెలిపారు. సృష్టిలో ఉన్న అన్ని జీవరాసులు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసేదే హిందువే అని తెలిపారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, హిందుత్వ పునాదిపై మన దేశం శక్తివంతంగా సమృద్ధిమైనా ఆధ్యాత్మిక ప్రేయరిత సంఘటిత దేశంగా నిలవడం జరుగుతోందని తెలిపారు. యోగా వలన కలుగు ప్రయోజనాలు కూడా నిర్వాహకులు వివరించారు. కోలాటం, కరాటే ,నాటకము లాంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. కుటుంబ విలువలు సామాజిక, సమరసత, పర్యావరణం, స్వదేశీ, రాజ్యాంగ విలువలు గుర్చి పూర్తి దశలో ప్రధాన వక్తలు మాట్లాడారు. ఈ సమ్మేళనంలో వేల కొలది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

పోరాటాలతోనే మహిళల హక్కులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పోరాటాలతోనే మహిళల హక్కులను సాధించుకోవచ్చునని జిల్లా మహిళా సంఘం నాయకురాలు జయ లక్ష్మమ్మ, తెలిపారు. కొత్త చెరువులోనే నాగుల కణం వద్ద వందలాదిమంది మహిళలతో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యల కోసం శక్తివంచన లేకుండా తమ పని చేస్తామని మహిళలకు పురుషులతోపాటు అన్ని రంగాలలోనూ సమాన అవకాశాలు కల్పించాలన్నారు అలాగే చట్టసభలలో మహిళలకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ మండలంలో ఇల్లు లేని పేదలు అధికంగా ఉన్నారని పార్టీలకు అతీతంగా సర్వే నిర్వహించి గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలాలను తక్షణమే ప్రభుత్వం ఇవ్వాలని వారు కోరారు. అనంతరం మండల మహిళా సంఘాన్ని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షురాలుగా జయమ్మ, సహాయ కార్యదర్శులుగా చంద్రకళ, మంజుల, మరియు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్ష పదవి ఎంఎస్ రాజుకు ఇవ్వడంపై హర్షం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కి సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా అధిష్టానం నియమించడం పట్ల. టిడిపి నాయకుడు సంతోష్, పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత నాయకులు వైవి మురళి చౌదరి, హర్షం వ్యక్తం చేశారు. నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాణసంచాకాల్చి సీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఆయనకు ఈ పదవి కేటాయించడం పట్ల జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తారన్నారు. ఈ పదవి ఆయన కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెసిపి శ్రీనాథ్, సుబ్రమణ్యం, విజయ్ కుమార్, మెకానిక్ అభి, మంజు, సోహెల్ పాల్గొన్నారు.

విజయవంతంగా గుమ్మేపల్లిలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21న నిర్వహించడం గొప్ప విషయమని ఐదేళ్లలోపు పిల్లలు ప్రతి ఒక్కరూ రెండు పోలియో చుక్కలు వేయించాలని ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు టీడీపీ నాయకులు దేగల శ్రీనివాసులు, కురుబ ఓబుళపతి, ఏఎన్ఎం మోహనమ్మ, ఆశ వర్కర్ లక్ష్మి అంగన్వాడి టీచర్ జయప్రద, నాగలక్ష్మి, ప్రసాద్, విజయ్‌కుమార్, వెంకటేష్, గండే మల్లికార్జున, మధు, ఓబులేష్, ధనాంజనేయ పాల్గొన్నారు.